# వేదోక్త గర్భాధానము

## రతి విధి -సంభోగ నియమములు



సమయజ్ఞ సామాజిక సభా ట్రస్ట్

# వేదోక్త గర్భాధానము

## రతి విధి -సంభోగనియమములు

## సమయజ్ఞ సామాజిక సభా ట్రస్ట్

కాపీ రైటు హెచ్చరిక :

ఈ పుస్తకములోని విషయము ఎవరి సొంతమూ కాకున్ననూ, పరిశోధన, ఆంధ్రీకరణ చేసి సంకలనము చేసి పదుగురికి ఉపయోగపడునట్లు సరళముగా వ్రాసి ఇక్కడ పొందుపరచి యున్నందున, వాణిజ్యార్థము దీనిని ఇతరులు వాడుకొనుట నిషేధించడమైనది. ఈ పుస్తకముపై సర్వ హక్కులూ శ్రీ సమయజ్ఞ సామాజిక సభా ట్రస్ట్ వారికి చెందినవి. కాబట్టి యే వ్యక్తి అయిననూ, ముద్రాపకులు గానీ ఈ పుస్తకములోని విషయములను యథాతథంగా కానీ, కొంతభాగమును కానీ ఫోటో స్కానింగ్ చేయుటకానీ, ఇంకేవిధముగా కానీ ముద్రణ చేయుట, చేసి అమ్ముకొనుట చట్ట విరుద్ధము యగును. అట్టివారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడగలదని హెచ్చరించుచున్నాము.

-- సమయజ్ఞ సామాజిక సభా ట్రస్ట్

వెల : రెండు వందల రూపాయలు

# ఉపోద్ఘాతము

కాల మహిమయో, లేక అధికముగా సనాతనులు పుట్టుట వలననో, ఈ తరము యువతీ యువకులు వేదములో తమ జీవితములకు ఉపయోగపడు విషయములు, తమ కర్తవ్యముల గురించి యేమున్నదో తెలుసుకొనవలెనని ఉత్సాహపడుచున్నారు. ఇది శుభ పరిణామమే. లైంగిక విశృంఖలత పెచ్చు పెరిగిన ఈ రోజులలో, తమకు యేది శ్రేయస్సునిచ్చునదో తెలియక అనేకులు అయోమయమున నున్నారు. జీవితమున అతి ముఖ్యమైన శృంగార విషయముల గురించి వేదము యేమి చెప్పుచున్నదీ యని ఎందరో అడిగినారు. వారి ప్రశ్నలు పరి పరి విధములు. అడిగినవారికి యేదో కొంత చెప్పిన చాలదు. మొత్తము తెలిసికొనిన గానీ దాని సరియైన అర్థము కానీ, అందులోని తర్కముగానీ వారికి బోధపడదు.

వేదములు కేవలము హోమములు, యజ్ఞములు, ఆరాధనలు ఉపాసనలు వివరించుటే కాదు, మానవుడు చేయు అనేక కార్యములను సరిగ్గా చేయు పద్ధతులను వివరించును. విశేష సమయములలో వస్త్రధారణ ఎట్లుండవలెను, భోజనము చేయు పద్ధతి యేమిటి, మొదలుకొని గృహములో చేయు అనేక కార్యములు చేయవలసిన విధానములను వివరిస్తాయి. మానవ జీవితమున అతి ముఖ్యమైన శృంగారము నెట్లు సలుపవలెనో కూడా వర్ణించినాయి.

వివిధ వేద భాగములు, స్మృతులు, అనేక ఇతర ప్రయోగ గ్రంథములలో స్త్రీపురుషుల కలయిక గురించీ, దాని విధానము, నియమములు మొదలైనవి సంగ్రహించి వీలైనన్ని ఎక్కువ వివరములు ఇచ్చుటకు ప్రయత్నము చేసితిమి.

ఇది కామ శాస్త్రము కాదు. కామ కళా రహస్యములు ఇందులో ఉండవు. రతి భంగిమలు మొదలైనవి ఇందులో చర్చించలేదు. పూర్వకాలమున వివాహములు అతి చిన్న వయసులోనే జరిగేవి. బాలుడికి చిగురు మీసాల వయసు రాగానే అతడిని భార్యతో సమావేశనము చేయించేవారు. కాబట్టి, వారికి అన్నీ అర్థమగునట్లు వివరముగా యేమేమి చేయవలెనో పెద్దలు వివరించే వారు. వారికి సంభోగ నియమములు తెలియుటకు ఆధారము వేద మంత్రములు. వేద మంత్రములు మైథున విధి నియమములతో పాటూ సంభోగ ప్రక్రియను కూడా సంపూర్ణముగా వర్ణించి దంపతులు సుఖ సంతోషములతో రమించి, సుపుత్రులను పొందుటకు అనువుగాను, దోషములు పాపములు కలుగకుండునట్లు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించినాయి. పుత్రులు/లేదా పుత్రికలు కావలెనన్న, యేయే దినములు అనువైనవి, ఎటువంటి పుత్రులు కావలెనన్న యే దినము అనుకూలము మొదలగు విషయములు వివరింపబడినాయి. ఇవి ఈ నాడు సమాచార విస్ఫోటనము ఎంత ఎక్కువగా ఉన్ననూ, నూతన యౌవ్వన వంతులకు మార్గదర్శనము తప్పక ఈయగలవు. దూర దర్శనులలోనూ, చలన చిత్రములలోనూ, అంతర్జాలము లోనూ లభ్యమయ్యే వివరములు గానీ,

దృశ్యములుగానీ వారిని తప్పుత్రోవ పట్టించేవే ఎక్కువగా ఉంటున్నాయి. ఇందులోని కొన్ని విషయములు బహుశః ఈ కాలమునకు వర్తించకపోవచ్చును. అనగా, నేడు వధూవరుల వయస్సు పూర్వకాలము వలె కాదు కాబట్టి, వారికి ఎంతో కొంత సమాచారము, అవగాహన ఉండనే ఉండును. అయిననూ, శుభములు కావలెననువారు తప్పక తెలుసుకోవలసిన విషయములు ఇందులో ఎన్నో గలవు.

ఈ కాలమున ఎవరైనా చిన్న వయసులో పురాణములు, భక్తి గ్రంథములు చదివితే, చూచువారు కొందరు, " ఏమిటి? సన్యాసివౌతావా? ఇప్పటినుండే నీకీ పుస్తకాలేమిటి?" అనడము పరిపాటి. అలాగ ప్రశ్నించే వారికి పురాణములు, వేదములలో ఉన్నదేమిటి అన్నదానిపై వారివి అపోహలేననీ, వారు వీరు చెప్పినది వినడమే తప్ప, వాటిని చదవలేదనీ చెప్పకనే తెలుస్తుంది.

వేదములలో ఉన్నది సన్యాసులకు, సర్వసంగ పరిత్యాగులకూ మాత్రమే ఉపకరించు విషయము కాదు. బ్రహ్మమును గూర్చి తెలిపే వేదాంతము అతి చిన్న భాగము. మానవుడి శ్రేయస్సు, అభ్యుదయము కోసము వేదములలో అనేక భాగములు ఎంతో సమాచారముతో నిండి ఉన్నాయి. అసలు వేదములు ఆవిర్భవించినవి, సర్వమానవాళి కోసము. మానవుడి ప్రతి అడుగునా అతడిని ఆయా కార్యములు ఎలాగ చేయవలెనో స్పష్టముగా, వివరముగా తెలియజేసేదే వేదము. మనిషి పుట్టినది, భోగములు లేకుండా కేవలము మోక్షము కోసము

తపించుటకు కాదు. కామములు తీరనివాడు మోక్షమునకు అనర్హుడు. భోగములను పూర్తిగా, సంతృప్తిగా అనుభవించవలెనంటే వేద జ్ఞానము (అనగా, కామముల గురించి వేదములో చెప్పినదేమి అనునది తెలిసికొనుట) తప్పనిసరి. భోగములను వేదము ఎన్నడూ తిరస్కరించలేదు, పైగా, భోగములను పరిపూర్ణముగా, సంతృప్తికరముగా అనుభవించు మార్గములను ప్రబోధించును.

దానికి ముఖ్యముగా మూడు విషయములపై కేంద్రీకరించి, ఈ విధముగా అంటున్నది.

"భోగములను అనుభవించవలెనన్న, మొదట పరిపక్వత ఉండవలెను." అనగా, తనకు ఏది మంచిది, ఏది చెడుపు చేయును అన్నది తెలిసి ఉండవలెను. ఉదాహరణకి మదిర, మాదక ద్రవ్యములు, కైపును కలిగించు పదార్థములు మానవుడి భోగసామర్థ్యమును తగ్గించును. సంభోగ పటుత్వమును హెచ్చించి, ఎక్కువ సేపు రమించి సుఖమును పొందుటకు యే పదార్థములు ఉపయోగపడును, రతి సామర్థ్యమును పెంచుకొనుటకు మార్గములేవి అనునది తెలిసిఉండవలెను. ఆయా పదార్థముల గురించి చర్చించుట ఈ పుస్తకపు పరిధిలో లేనిది.

రెండవది, మానవుడు శారీరికముగా ఆరోగ్యవంతుడై, రతిభోగశక్తుడై ఉండవలెను. భోగములను అనుభవించుటకు కూడా అతడి శరీరము అతడికి సహకరించవలెను. ఆనందమును అనుభవించుటకు భోగములు సిద్ధముగా

నున్ననూ, మనిషికి ఆ యోగ్యత ఉండవలెను. దీనికి పెద్ద ఉదాహరణలు అక్కర లేదు. ఒక మనిషి ముందర పళ్ళెము నిండా తీపి పిండి వంటలు పెట్టినా, అతడికి మధుమేహము ఉంటే వాటిని ఆస్వాదించగలడా ? సామర్థ్యమంటే అదియే.

మూడవది, మనిషి, తనదగ్గర ఉన్న సంపదకు అధికారియై ఉండవలెను. అంటే పరుల సొమ్ము విషయము కాదు. అధికారియనగా, ఆ సంపదను సదుపయోగము చేయుట ఎటులో తెలిసి ఉండవలెను. మొదటగా, దానిని సన్మార్గములో సంపాదించి ఉండవలెను. ఆ సంపదను దురుపయోగము కాకుండా చూసుకోవలెను. సాధారణముగా ధనమును సన్మార్గములో సంపాదించినవారు దానిని దురుపయోగము కానివ్వరు. ఈనాడు చాలామంది ధనికులు అనేక మార్గాల ద్వారా సంపాదించిన ధనానికి అధికారులు కాదు కదా, దానికి తామే దాసులుగా మారిపోవుచున్నారు. తత్ఫలితముగా, వారి సొమ్ము వైద్యశాలలు, న్యాయస్థానాలు, రక్షణ సిబ్బంది, దొంగలు మొదలగు వారికి చేరుతున్నది.

మరి, భోగములను అనుభవించుటకు తగిన సామర్థ్యము కావలెనంటే దానికి మార్గమేది? అదికూడా వేదములో చెప్పబడినది. ఈనాటి "వ్యక్తిత్వ వికాసము" అని మనము పిలిచే విషయము 'షోడశ సంస్కారాలు' అను పేరుతో ఏనాడో నిర్వచింపబడినది. ఉపనయనము చేసుకొని బ్రహ్మచారి విధులు పాటించేవారికి మానసిక, శారీరిక దార్ఢ్యత, భోగములను అనుభవించుటకు అర్హత

సులభముగ వచ్చును. అర్హత మాత్రమే కాక, భోగములను అనుభవించు విధము అనేక మంత్రభాగములలో కనిపిస్తుంది. అందులో ఒకటైన "ఏకాగ్ని కాండము (ఉపనయన, వివాహ మంత్రములు)" లోని భాగమే 'గర్భాధానము'.

మనిషికి ఆకలి ఎంత సహజమో, మైథునము కూడా అంతే సహజము. దీనికీ, ఒక పద్ధతి, సంస్కారమూ అంటూ ఉన్నాయా? అని పరిహసించేవారు ఎందరో. పద్ధతీ, సంస్కారమూ పాటించకపోతే పశువులకూ, మనిషికీ భేదము లేదు. భోజనము చేయుటకు కూడా ఒక పద్ధతుందని తెలియనివారే ఎక్కువగా ఉన్న ఈనాటి సమాజములో, అవి పాటించకపోతే వచ్చే నష్టమేమిటో ఎలా ఎరుగుదురు ? ఆ వివరాలు తరువాతి భాగములో చూద్దాము.

## గర్భాధానము - రతి విధి, సంభోగ విధానము

ఈ విషయమును గురించి అనేక వివాహ మంత్రములలో అనేక వివరములు మనకు లభ్యమగుచున్నాయి.

అంగిరసుడు ఇలా అంటాడు,

|| స్వే స్వే గృహ్యే యథా ప్రోక్తాస్తథా సంస్కృతయోఽఖిలాః |
కర్తవ్యా భూతికామేన నాన్యథా సిద్ధిమృచ్ఛతి ||

అనగా, సంస్కారములను స్వగృహములో ఆచరించుట వలననే ఐహిక, ఆముష్మిక ఫలములను పొందగలము.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2338**

* * *